E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 18 -06-2025 (వారం) బుధవారం | హైదరాబాద్ పేజీలు–6 | e-kaburu.com



పిల్లలను కనడానికి ఆలోచిస్తున్న వైనం » 3లో

# 'సంధ్య' అక్రమాలపై హైడ్రా మరో ముందడుగు

- ఎఫ్ సిఐ లేఅవుట్ లో సర్వే - రహదారుల మార్కింగ్
- సంధ్య శ్రీధర్ రావు అనుచరుల గుండాగిరి
- నటి రమ్యశ్రీ, ఆమె సోదరుడిపై దాడి

ఈ-కబురు, శేరిలింగంపల్లి : ఐటీ కారిడార్ నడిబొడ్డున విస్తరించిన సంధ్య అక్రమ సామ్రాజ్యంపై గతంలోనే కూల్చివేతలతో చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు మంగళవారం మరో ముందడుగు వేశారు. తమ ప్లాట్లకు వెళ్లే రహదారులను సైతం కనుమరుగు చేశారని ఎఫ్ సీఐ ప్లాట్ల యజమానులు చేసిన ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా అధికారులు మంగళవారం లేఅవుట్ లో సర్వే నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య లేఅవుట్ మొత్తం సర్వే చేసి అంతర్గత రహదారులను గుర్తించి మార్కింగ్ చేశారు. కాగా హైడ్రా అధికారులు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని లేఅవుట్ లో ప్లాటు ఉన్న సినీనటి రమ్యశ్రీ అక్కడికి చేరుకోగా శ్రీధర్ రావు అనుచరులు రమ్యశ్రీ, ఆమె సోదరుడి మీద దాడికి పాల్పడడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ విషయమై రమ్యశ్రీ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

తరువాయి 2లో



సర్వే నిర్వహిస్తున్న హైడ్రా అధికారులు



తమపై జరిగిన దాడి వివరాలు వెల్లడిస్తున్న నటి రమ్యశ్రీ

లే ఔట్ లో రహదారులను మార్కింగ్ చేసిన దృశ్యం

లేఔట్ లో రహదారులను మార్కింగ్ చేసిన

ఈ-కబురు, శేరిలింగంపల్లి : ఐటీ కారిడార్ నడిబొడ్డున విస్తరించిన సంధ్య అక్రమ సామ్రాజ్యంపై గతంలోనే కూల్చివేతలతో చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు మంగళవారం మరో ముందడుగు వేశారు. తమ ప్లాట్లకు వెళ్లే రహదారులను సైతం కనుమరుగు చేశారని ఎఫ్ సీఐ ప్లాట్ల యజమానులు చేసిన ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా అధికారులు మంగళవారం లేఅవుట్ లో సర్వే నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య లేఅవుట్ మొత్తం సర్వే చేసి అంతర్గత రహదారులను గుర్తించి మార్కింగ్ చేశారు. కాగా హైడ్రా అధికారులు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని లేఅవుట్ లో ప్లాటు ఉన్న సినీనటి రమ్యశ్రీ అక్కడికి చేరుకోగా శ్రీధర్ రావు అనుచరులు రమ్యశ్రీ, ఆమె సోదరుడి మీద దాడికి పాల్పడడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ విషయమై రమ్యశ్రీ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## వరల్డ్ నెం1 బ్యాటర్‌గా టీమిండియా స్టార్ ఓపెనర్

» 6లో



## బజాజ్ చేతక్ 3001.. సింగిల్ ఛార్జ్‌తో 127km

» 4లో



## నటించడమే రాదని ట్రోల్ చేశారు: అనుపమ పరమేశ్వరన్

» 5లో



## 'బనకచర్ల'పై చర్చిద్దాం రండి

- రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, అధికార, విపక్ష ఎంపీలకు సర్కారు విజ్ఞప్తి
- ఫోన్లు, లేఖల ద్వారా ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- నేటి సాయంత్రం సచివాలయంలో భేటీ.. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్
- ఏపీ ప్రాజెక్టుకు అనుమతులివ్వకుండా కేంద్రంపై ఒత్తిడికి కార్యాచరణ సిద్ధం చేసే యోచన
- అందరి అభిప్రాయాలు, సలహాలను కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం





ఈ కబురు, హైదరాబాద్: ఏపీ చేపడుతున్న గోదావరి –బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును తీవ్రంగా ప్రతిఘటించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణ యించింది. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమ తులు జారీ చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే అంశంపై ..రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో పాటు అధికార, విపక్ష పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం సాయంత్రం 4 గంటలకు సచి వాలయంలో రాష్ట్రానికి చెందిన లోక్‌సభ, రాజ్య సభ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించను-న్నారు.

తరువాయి 2లో

## 600 మంది ఫోన్లు ట్యాప్.. బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, రాజకీయ ప్రముఖులు



» 2లో

## కేసీఆర్ వాంగ్మూలాన్ని తోసిపుచ్చిన ప్రభుత్వం

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన వాంగ్మూలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. గత ప్రభు త్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశాల్లో బరాజ్‌ల నిర్మాణంపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టం చేసింది. కేసీఆర్ స్వయంగా తీసుకున్న నిర్ణ యాల మేరకే బరాజ్‌లను నిర్మించారని తేల్చి చెప్పింది.

తరువాయి 2లో





## కెనడా చేరుకున్న ప్రధాని మోదీ

జీ 7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడాకు చేరుకున్నారు.

తరువాయి 3లో



# గో సంరక్షణకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదు:



ఈ కబురు,హైదరాబాద్: రాష్ట్రంలో గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లో అధ్యయనానికి పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావులతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గోసంరక్షణ కోసం తొలుత వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశువైద్య విశ్వవిద్యాలయం సమీపంలో అత్యాధునిక గోశాలలు ఏర్పాటు చేయాలన్నారు. గోసంరక్షణపై ముఖ్యమంత్రి మంగళవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు.

"మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలకు అనుగుణంగా వాటి సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన జరగాలి. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులను దానం చేస్తున్నారు. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయి. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మిస్తాం. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలి. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో వ్యవహరించాలి. గోసంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదు" అని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుపై విధానపత్రాన్ని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి అధికారులు సీఎంకు అందజేశారు. సబ్యసాచి ఘోష్, శైలజా రామయ్యర్, రఘునందన్‌రావు, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ దాక్కున్నారో తెలుసు.. 'బేషరతుగా లొంగిపో' సుప్రీం లీడర్‌కు ట్రంప్ హెచ్చరిక



ఈ కబురు,భూపాలపల్లి: సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పర్యటించిన భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం" అని భట్టి తెలిపారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు



తరువాయి 2లో

## ఎంత డిమాండ్ ఉన్నా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం: భట్టి విక్రమార్క



తరువాయి 2లో

ఈ-కబురు

18- 06 -2025
బుధవారం
e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# 'సంధ్య' అక్రమాలపై హైడ్రా మరో ముందడుగు

ఈకబురు, శేరిలింగంపల్లి : ఐటీ కారిడార్ నడిబొడ్డున విస్తరించిన సంధ్య అక్రమ సామ్రాజ్యంపై గతంలోనే కూల్చివేతలతో చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు మంగళవారం మరో ముందడుగు వేశారు. తమ ప్లాట్లకు వెళ్లే రహదారులను సైతం కనుమరుగు చేశారని ఎఫ్‌సీఐ ప్లాట్ల యజమానులు చేసిన ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా అధికారులు మంగళవారం లేఅవుట్ లో సర్వే నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య లేఅవుట్ మొత్తం సర్వే చేసి అంతర్గత రహదారులను గుర్తించి మార్కింగ్ చేశారు. కాగా హైడ్రా అధికారులు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని లేఅవుట్ లో ప్లాటు ఉన్న సినీనటి రమ్యశ్రీ అక్కడికి చేరుకోగా శ్రీధర్ రావు అనుచరులు రమ్యశ్రీ, ఆమె సోదరుడి మీద దాడికి పాల్పడడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ విషయమై రమ్యశ్రీ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నెంబర్ 124, 125 లలో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హౌసింగ్ సొసైటీ పేరిట లేఅవుట్ చేశారు. దాదాపు 162 ప్లాట్లను అందుబాటులో ఉంచగా, పలువురు యజమానులు దశాబ్దాల క్రితమే ఈ ప్లాట్లను కొనుగోలు చేశారు. అనంతర కాలంలో కొందరు యజమానులు తమ ప్లాట్లను సంధ్యా కన్వెన్షన్ ఎండి శ్రీధర్ రావుకు అమ్ముకోగా, మరికొందరిని శ్రీధర్ రావు వేధింపులకు గురిచేసి ప్లాట్లను హస్తగతం చేసుకున్నాడు.. లే ఔట్ లో చాలా వరకు ప్లాట్లు తన ఆధీనంలోకి రావడంతో లే ఔట్ స్వరూపాన్ని మొత్తం మర్చివేసిన శ్రీధర్ రావు మొత్తం లే ఔట్ ను తన అధీనంలో కి తీసుకున్నాడు. రహదారులను మొత్తం మర్చివేసి, ఇష్టారాజ్యంగా అనుమతి లేని నిర్మాణాలు చేపట్టాడు. తమ ప్లాట్ల కోసం వచ్చిన యజమానులను అనుచరులతో బెదిరిస్తూ, దాడులకు పాల్పడుతూ భయాందోళన సృష్టించాడు. ప్లాట్ల హద్దులను చెరిపివేసి రహదారులను కనుమరుగు చేశాడు. ప్లాట్లకు హద్దులు, రోడ్లు లేకపోవడంతో ఆ యజమానులు హైడ్రాను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు మే 6వ తేదీన ఈ లేఔట్ లోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ క్రమంలోనే ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హౌసింగ్ సొసైటీ లే అవుట్ లో పూర్తి స్థాయిలో రోడ్లను గుర్తించేందుకు హైడ్రా రంగంలోకి దిగింది. ఈ మేరకు మంగళవారం పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి రోడ్లకు అడ్డుగా కొన్ని నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతే కాకుండా సంధ్యా కన్వెన్షన్ వైపు, పెట్రోల్ బంక్ లో పాక్షికంగా రోడ్డు ఉందని తేల్చారు. రోడ్లు ఉన్న చోట ప్లాట్లు చేసి.. పాట్లు ఉన్న చోట రోడ్లను ఏర్పాటు చేశారని హైడ్రా అధికారులు తేల్చారు. ఈ మేరకు లేఅవుట్ లోని పలు రహదారులను మార్కింగ్ చేసి జెసిబితో చదును చేశారు. లేఅవుట్ లో ఉన్న రోడ్లను పూర్తి స్థాయిలో మార్కింగ్ చేస్తామని హైడ్రా అధికారులు వెల్లడించారు. హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్, తహశిల్దార్ సత్యబాబు, ఏడీ సర్వేయర్ బాబు, సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు.

**నటి రమ్యశ్రీ సోదరుడిపై దాడి...**

కాగా ఎఫ్‌సీఐ లే అవుట్ లో హైడ్రా అధికారులు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న సినీ నటి రమ్యశ్రీ అక్కడికి చేరుకుంది రమ్యశ్రీ కి సైతం సదరు లే అవుట్ లో ప్లాట్ ఉండడంతో హైడ్రా అధికారులతో తన గోడు వెళ్ళబోసుకొని, సర్వే దృశ్యాలను ఫోన్ లో చిత్రీకరించింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన శ్రీధర్ రావు అనుచరులు రమ్యశ్రీ సోదరుడు ప్రశాంత్ మీద క్రికెట్ బ్యాట్ కత్తితో దాడి చేయడం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఈ విషయమై రమ్యశ్రీ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా నటీ రమ్యశ్రీ మాట్లాడుతూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదురుగా తన కారు వద్దకు వెళుతండగా శ్రీధర్ రావు అనుచరులు దాడి చేశారని తెలిపారు. శ్రీధర్ రావు వల్ల తనకు ప్రాణహాని ఉందని, ఈ విషయమై ఇప్పటికే ప్రధాన మంత్రికి లేఖ రాశానని తెలిపారు. కష్టార్జితంతో ప్లాట్ కొనుకుంటే ఇప్పటికీ ఎక్కడుందో తెలియకుండా షెడ్డు వేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 180 కేసులు ఉన్న వ్యక్తి అనుచరులతో విచ్చలవిడిగా దౌర్జన్యం చేస్తుంటే అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఎంతో మంది వృద్ధులు ఇప్పటికీ ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ హౌసింగ్ సొసైటీలో సర్వే చేస్తున్నామని హైడ్రా అధికారులు ఇచ్చిన సమాచారంతోనే తాము సంఘటన స్థలానికి వచ్చామని పేర్కొన్నారు. కాగా దాడి జరిగిందని ఫిర్యాదు అందిందని, పరిశీలించి కేసు నమోదు చేస్తామని గచ్చిబౌలి ఇనిస్పెక్టర్ తెలిపారు.



సర్వే నిర్వహిస్తున్న హైడ్రా అధికారులు



తమపై జరిగిన దాడి వివరాలు వెల్లడిస్తున్న నటి రమ్యశ్రీ



లే ఔట్ లో రహదారులను మార్కింగ్ చేసిన దృశ్యం



లే ఔట్ లో రహదారులను మార్కింగ్ చేసిన దృశ్యం

మొదటి పేజీ తరువాయి

# 'బనకచర్ల'పై చర్చిద్దాం రండి



సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమా వేశానికి గౌరవ అతిథులుగా హాజరు కావాలని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజ య్‌లకు మంత్రి ఉత్తమ్ స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. అందు బాటులో ఉన్న ఇతర ఎంపీలకు సైతం ఆయన ఫోన్ చేసి ఆహ్వానించారు. రాష్ట్రం నుంచి ఎంపికైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఎంపీలందరికీ ఆహ్వాన లేఖలను పంపించారు.

అడ్డుకునే వ్యూహంపై చర్చిద్దాం

గోదావరి ట్రిబ్యునల్ తీర్పుతో పాటు రాష్ట్ర పునర్విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఈ నెల 3న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను.. సీఎం రేవంత్‌రెడ్డి, తాను కలిసిన విషయాన్ని ఎంపీలకు రాసిన లేఖల్లో మంత్రి ఉత్తమ్ గుర్తుచేశారు. అంతేకాకుండా సీఆర్ పాటిల్‌కు తాను లేఖ సైతం రాశానని తెలిపారు.

అయితే ఏపీ నుంచి ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు ఇంకా అందలేదని, అందిన తర్వాత తమ శాఖ పరిధిలోని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)..అమల్లో ఉన్న నిబంధనలు, ట్రిబ్యునళ్ల తీర్పులు, అంతర్రాష్ట్ర జల ఒప్పందాలతో పాటు ఏపీ పునర్విభజన చట్టంలోని నిబంధనల ఆధారంగా పరిశీలన జరిపి నిర్ణయం తీసుకుంటుందంటూ పాటిల్ హామీ ఇచ్చారని వివరించారు. కాగా ప్రాజెక్టు ప్రీఫీజిబిలిటీ రిపోర్టును తిరస్కరించాలని కోరుతూ ఈ నెల 13న సీఆర్ పాటిల్‌కు మళ్లీ తాను లేఖ రాసినట్టు ఉత్తమ్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టును అడ్డుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించడానికి బుధవారం సచివాలయంలో సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు వస్తారా?

తెలంగాణకు నష్టం కలిగించనున్న గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభు త్వానికి లేఖ రాయాలని సీఎం రేవంత్‌రెడ్డికి తాజాగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మరోవైపు ఈ ప్రాజెక్టును అడ్డుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మైందని బీఆర్ఎస్ గత కొంత కాలంగా ఆరోప ణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం మంత్రి ఉత్తమ్ నిర్వహించనున్న సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు వస్తారా? అనే అంశం ఆసక్తికరంగా మారింది.

మొదటి పేజీ తరువాయి

# కేసీఆర్ వాంగ్మూలాన్ని తోసిపుచ్చిన ప్రభుత్వం



బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఈ నెల 11న కేసీఆర్‌కు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించగా, మంత్రివర్గ నిర్ణయాల మేరకే బరాజ్‌లను నిర్మించినట్టు బదులిచ్చారు. ఈ నేపథ్యంలో నాటి మంత్రివర్గ సమా వేశాలకు సంబంధించిన మినట్స్ కాపీలను సమర్పించాలని కమిషన్ 13న రాష్ట్ర ప్రభు త్వానికి లేఖ రాసింది. అదే రోజు రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్య దర్శి రాహుల్ బొజ్జా కమిషన్‌ను కలిసి వివిధ మంత్రివర్గ సమావేశాలకు సంబంధించిన మినట్స్ కాపీలను అందజేశారు.

బరాజ్‌ల నిర్మాణంపై మంత్రివర్గ నిర్ణయాలేమీ జరగలేదని, మాజీ సీఎం కేసీఆర్ మాత్రమే నిర్ణ యం తీసుకున్నారని ఆయన కమిషన్‌కు రాతపూర్వకంగా లేఖ ఇచ్చినట్టు తెలిసింది. వాస్తవానికి కమిషన్ విచారణ ప్రారంభించిన వెంటనే కాళేశ్వ రం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఫైళ్లను కమిషన్ కార్యాలయా నికి అందజేసినట్టు నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. కమిషన్ మంత్రివర్గ నిర్ణయాలను కోరడంతో మళ్లీ అందజేసినట్టు వెల్లడించాయి.

మొదటి పేజీ తరువాయి

# ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు చిల్లు.. రంగంలోకి 'మెరుపు కవచం'

**ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో అధునాతన రక్షణ వ్యవస్థ 'మెరుపు కవచం' ను ఇజ్రాయెల్ రంగంలోకి దించింది. అసలేంటీ మెరుపు కవచం? ఇది ఎలా పని చేస్తుంది?**

ఈ కబురు: ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. గతంలో హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇరాన్ చిల్లు పెట్టింది. ఆ దేశం ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో అధునాతన రక్షణ వ్యవస్థ 'మెరుపు కవచం' ను ఇజ్రాయెల్ రంగంలోకి దించింది. అసలేంటీ మెరుపు కవచం? ఇది ఎలా పని చేస్తుంది?

హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థకు ఇరాన్ తూట్లు పొడిచింది. గతంలో ఉగ్రవాదులు ప్రయోగించిన వందలాది రాకెట్లను గాల్లోనే పేల్చేసిన ఈ వ్యవస్థ.. తాజాగా బలహీన పడినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ప్రధాన కార్యాలయాన్ని, ఆ దేశ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ల లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను 'ఐరన్ డోమ్' అడ్డుకోలేకపోయింది. అందుకే బరాక్ మెగెన్ లేదా ' మెరుపు కవచం' అని పిలిచే సరికొత్త రక్షణ వ్యవస్థకు ఇజ్రాయెల్ పని చెప్పింది. మధ్యధరా సముద్రం తీరంలోని ఇజ్రాయెల్ జలాల్లో మోహరించింది.

అసలేంటీ మెరుపు కవచం?

ఇజ్రాయెల్ ముద్దుగా 'బరాక్ మెగెన్' అని పిలుచుకునే ఈ గగనతల రక్షణ వ్యవస్థకు హీబ్రూ భాషలో లైటెనింగ్ షీల్డ్ (మెరుపు కవచం) అని అర్థం. ఇది ఆ దేశ అధునాతన నేవీ రక్షణ వ్యవస్థ. బరాక్ క్షిపణి రక్షణ వ్యవస్థకు సరికొత్త రూపం. డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల దాడుల నుంచి తమ యుద్ధ నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇజ్రాయెల్ ఈ వ్యవస్థను రూపొందించింది. అత్యాధునిక సార్6 యుద్ధ నౌకలకు రక్షణగా ఈ వ్యవస్థను ప్రస్తుతం వినియోగిస్తోంది. ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.

ఎలా పని చేస్తుంది?

రాడార్, కమాండ్ సిస్టమ్స్ ఆదేశానుసారం ' బరాక్ మెగెన్' పని చేస్తుంది. శత్రు క్షిపణులను దూరం నుంచే గమనించి మెరుపు వేగంతో దాడి చేస్తుంది. ఒకేసారి వివిధ రకాల క్షిపణులను ప్రయోగించగలిగే స్మార్ట్ వర్టికల్ లాంచర్ సెట్ దీనికి అమరుస్తారు. స్వల్ప శ్రేణి, మధ్య శ్రేణి, సుదూర లక్ష్యాలను కూడా బరాక్ మెగెన్ ఛేదించగలదు. నౌక ఉపరితలం నుంచి ప్రయోగించేందుకు వీలుగా దీనిని అభివృద్ధి చేశారు. అంతేకాకుండా శత్రు క్షిపణులు ఏ కోణంలో వచ్చినా వాటిని ఛేదించే సత్తా 'బరాక్ మెగెన్'కు ఉంది. 360 డిగ్రీల కోణంలో.. ఒకేసారి పలు లక్ష్యాలను ఛేదించవచ్చు. అంతేకాకుండా ఒకే లాంఛర్ నుంచి అన్ని రకాల క్షిపణులను ప్రయోగించే వెసులుబాటు ఉంది.

2022లో తొలి ప్రయోగం

ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ రక్షణ వ్యవస్థను తొలిసారిగా నవంబర్ 2022లో పరీక్షించారు. సార్6 యుద్ధ నౌక నుంచి ఐఎన్ఎస్ మెగెన్‌ను పరీక్షించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఐఎన్ఎస్ మెగెన్ లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్లు పేర్కొంది.

భారత్ సహకారంతో బరాక్8

ఇజ్రాయెల్ బరాక్ మెగెన్‌తో పాటు బరాక్8 అనే మరో క్షిపణి రక్షణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేసింది. దీని కోసం భారత్‌తో కలిసి పని చేసింది. భూమిపై నుంచి గాల్లోకి ప్రయోగించేందుకు వీలుగా బరాక్8 రక్షణ వ్యవస్థను ఇజ్రాయెల్, భారత్‌కు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ రక్షణ వ్యవస్థను ఎయిర్ క్రాఫ్ట్, డ్రోన్లు, యాంటీ షిప్ మిసైల్స్, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో అడ్డుకునేలా రూపొందించారు. ఇది 20 కి.మీ ఎత్తులో వస్తున్న 100కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. బరాక్ మెగెన్ లాగానే ఈ రక్షణ వ్యవస్థను కూడా నౌకాదళం కోసం ఇజ్రాయెల్ వినియోగిస్తోంది. యుద్ధ నౌకపై నుంచే కాకుండా నేలపై నుంచీ దీనిని వినియోగించుకోవచ్చు.



# త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు: మంత్రి సీతక్క



**తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనుల జాతర ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు.**

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్‌రావు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు.**

ఈ కబురు,హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం.



# టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు.**

ఈ కబురు,హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపణలు చేయడంతో కేటీఆర్ ఈ నోటీసులు పంపినట్లు సమాచారం.

మహేశ్‌కుమార్‌గౌడ్ ఏమన్నారంటే?..

"టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసింది" అని మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు.

# కెనడా చేరుకున్న ప్రధాని మోదీ

ఈ కబురు: మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకెనడా కు చేరుకున్నారు. అక్కడ జరగనున్న జీ7 సదస్సులో మోదీ పాల్గొననున్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సులో పాల్గొనున్నారు. ఈక్రమంలో సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) కెనడాలో కాల్గరీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. 2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి. కననాస్కిస్‌లో రెండు రోజుల పాటు జరగనున్న జీ7 సదస్సుల్లో మోదీ పాల్గొననున్నారు. ఈ సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులోభాగంగా జీ7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతోఅనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. కాగా.. తిరుగు ప్రయాణంలో భాగంగా ఈనెల 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.



# ఎంత డిమాండ్ ఉన్నా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం: భట్టి విక్రమార్క

**సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.**

ఈ కబురు,భూపాలపల్లి: సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పర్యటించిన భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం"అని భట్టి తెలిపారు.



# మియాపూర్ లక్ష్మీ నగర్ లో ఇళ్ల మధ్య పొంగిపొర్లుతున్న మురుగునీరు

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడిన రవికుమార్ యాదవ్**

ఈకబురు, శేరిలింగంపల్లి : అధికారుల అనాలోచిత నిర్ణయం.. నిర్లక్ష్యం కారణంగా మియాపూర్ లక్ష్మీ నగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి ఆనుకొని ఉన్న చెరువును సుందరీకరించేందుకు డ్రైనేజీ నీటిని నిర్లక్ష్యంగా కాలనీలోకి వదిలివేయడంతో స్థానికులు దుర్గంధంతో సతమతం అవుతున్నారు. డ్రైనేజీ నీటి మళ్లింపు కోసం అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడంతో కాలనీ మురుగు నీరు మొత్తం ఇళ్ల మధ్య నిలిచిపోయి స్థానికంగా తీవ్ర దుర్గంగాన్ని వెదజల్లుతుంది. కాలనీవాసులు ఇళ్లలో నుంచి బయటకు వచ్చేందుకు.. బయటనుంచి కాలనీ లోకి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు సైతం మురుగునీటిలో ప్రయాణించేందుకు సతమతం అవుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీవాసులు ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లడంతో మంగళవారం రవి కుమార్ యాదవ్ కాలనీలో పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించిన రవి కుమార్ యాదవ్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఇరిగేషన్, సివరేజి బోర్డు అధికారులతో మాట్లాడిన రవికుమార్ యాదవ్ వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసుల సమస్యను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి, రాము,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలనీ రహదారిపై పొంగిపొర్లుతున్న మురుగునీరు



కాలనీలో పర్యటిస్తున్న రవికుమార్ యాదవ్ తదితరులు

# మరింత ఉద్ధృతంగా దాడులు

ఈ కబురు,టెహ్రాన్/టెల్ అవీవ్/దుబాయ్: అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఇరాన్ సముపార్జించకుండా అడ్డుకున్నామని ప్రకటించిన ఇజ్రాయెల్ తన దాడుల తీవ్రతను మరింత పెంచింది. ఇరాన్ అత్యున్నత నేత, సుప్రీం కమాండర్ అయ తొల్లా అలీ ఖమేనీకి సన్నిహితుడు, ఖాటమ్ అల్ -అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ సారథి, సైనిక జనరల్ అలీ షాద్మానీని ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని షాద్మానీ ఉంటున్న ఒక రహస్య ప్రదేశంపై క్షిపణుల వర్షం కురిపించి ఆయన ప్రాణాలుతీసింది. భూతలం నుంచి భూతలం మీది లక్ష్యాలను ఛేదించే 120 మిస్సైల్ లాంఛర్లను నాశనం చేశామని ఇజ్రాయెల్ తెలిపింది.ఎఫ్-14 రకం రెండు యుద్ధ విమానాలను ధ్వంసం చేశామని ప్రకటించింది. 10 కమాండ్ సెంటర్లను నేలకూల్చామని పేర్కొంది. దీంతో ఇరాన్ సైతం తీవ్రస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో బదులు చెప్పింది. టెల్ అవీవ్ సిటీలో ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ కార్యాల యంపై మెరుపు దాడులు చేసింది. దీంతో ఆ భవనం ధ్వంసమైనట్లు వార్తలొచ్చాయి. టెల్ అవీవ్‌తోపాటు వెస్ట్ జెరూసలేం లోనూ బాంబుల మోతలు మోగాయి.ఇజ్రాయెల్‌లోని హెర్జిలియాలో 8 అంతస్తుల భవంతి ధ్వంసమైంది. ఇకపై మరింతగా దాడులు చేస్తామని ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సయ్యద్ అబ్దుల్‌రహీం మౌసావీ ప్రకటించారు. ఇప్పటిదాకా ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో ఇరాన్‌లో 224 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,277 మంది గాయపడ్డారు. ఇరాన్ జరిపిన మిస్సైళ్ల దాడుల్లో ఇజ్రాయెల్‌లో 24 మంది చనిపోయారు. [illegible]00 మందికిపైగా పౌరులు గాయపడ్డారు. ఇరాన్ గగనతల రక్షణవ్యవస్థ దెబ్బతినడంతో ఇజ్రాయెల్ క్షిపణులు పట్టపగ్గాల్లేకుండా విచ్చలవిడిగా విరుచుకుపడ్డాయి. దీంతో టెహ్రాన్ నగరవ్యాప్తంగా మంగళవారం అప్రమత్త సైరన్‌లు మోగుతూనే ఉన్నాయి. కొందరు ప్రాణభయంతో ఇళ్లలో, బంకర్లలో బిక్కుబిక్కుమంటూ తలదాచుకుంటే లక్షలాది మంది కాస్పియన్ సముద్రతీరాలకు వాహనాల్లో తరలిపోతున్నారు. వందలాది మంది సమీప అజర్‌బైజాన్ దేశానికి వలసవెళ్లారు. సొంత వాహనాల్లో జనం వలసవెళ్తుండటంతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. స్టాక్‌మార్కెట్ పనిచేయలేదు. సరఫరా లేక పెట్రోల్‌బంకుల్లో నోస్టాక్ బోర్డులు కనిపించాయి. స్టాక్ ఉన్నచోట్ల చాంతాడంత క్యూ లైన్లు కనిపించాయి. ఖమేనీ జాడ తెలుసు... ఇప్పుడే చంపం: ట్రంప్ జీ7 సదస్సు నుంచి హడావిడిగా అమెరికాకు పయనమైన డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ సుప్రీంనేత ఖమేనీ జాడపై మాట్లాడారు. "ఖమేనీ ప్రస్తుతం ఎక్కడ దాక్కున్నారో మాకు స్పష్టంగా తెలుసు. ప్రస్తుతానికి ఆయనను అక్కడే తలదాచుకోనిద్దాం. ఆయనను చంపేందుకు మిస్సైళ్లను ప్రయోగిస్తే సాధారణ పౌరులు, అమెరికా జవాన్లూ చనిపోయే ప్రమాదముంది. అందుకే ఇప్పుడే ఆయనను చంపబోం. కానీ ఆయనను అలా ప్రాణాలతో ఎక్కువ రోజులు ఉండనివ్వం. అసలే మాకు ఓపిక చాలా చాలా తక్కువ" అని ట్రంప్ అన్నారు. "ఖమేనీగానీ, ఇరాన్‌గానీ మాకు వీలైనంత త్వరగా బేషరతుగా లొంగిపోతే మంచిది. అణుఒప్పందం కుదుర్చుకోవాలని ఇప్పటికే సూచించా. మధ్యవర్తిత్వం వహించాలనే ఆసక్తి నాలో తగ్గుతోంది. ఇరాన్ అణుఆశలపై నీళ్లు చల్లాం. నేను కాల్పుల విరమణను కోరుకోవట్లేదు. అంతకుమించిన ఫలితాన్ని ఆశిస్తున్నా. ఇప్పుడు ఈ సమస్యకు వాస్తవిక 'ముగింపు' పలకాల్సిందే" అని ట్రంప్ తన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో మరో పోస్ట్ పెట్టారు. ఇరాన్‌లో ఫోర్డో అణుఇంధన శుద్ధి కార్మాగారం ఒక పర్వతం కింద భూగర్భంలో నిర్మించారు. దీనిని భూస్థాపితం చేస్తేగానీ ఇరాన్ అణు కార్యక్రమం ఆగదని ఇజ్రాయెల్ భావిస్తోంది. అందుకే ఎలాగైనా బంకర్లను బద్దలుకొట్టే భారీ బాంబు కోసం అమెరికాను సాయం కోరనుంది. మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్ (ఎంఓపీ)గా పిలుచుకునే జీబీయూ-57ఏ/బీ బాంబు బరువు ఏకంగా 14,000 కేజీలు. ఇది పేలితే అక్కడ భూమి 200 అడుగుల లోతుదాకా బద్దలైపోతుంది. అంటే భూగర్భంలోని బంకర్, అణుస్థావరం పూర్తిగా సమాధిదిబ్బగా మారుతుంది. అందుకే ఈ బంకర్ బస్టింగ్ బాంబును తమకు ఇవ్వాలని అమెరికాను ఇజ్రాయెల్ కోరుతున్నట్లు సమాచారం. ఇంతటి బరువైన బాంబును కేవలం బీ-2 స్టెల్త్ బాంబర్ యుద్ధ విమానం నుంచే ప్రయోగించే వీలుంది. ఈ విమానం కూడా ఇజ్రాయెల్ వద్ద లేదు. ఇజ్రాయెల్ అభ్యర్థనను అంగీకరిస్తే అమెరికానే స్వయంగా తన విమానంతో ఈ బాంబును యురేనియం శుద్ధికర్మాగారంపై పడేయాల్సి ఉంటుంది. దీనిపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు.

## గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణం: మహేశ్‌కుమార్ గౌడ్

**గత ప్రభుత్వం మా ఫోన్లు ట్యాప్ చేసినట్లు అనుమానంతో సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.**

ఈ కబురు,హైదరాబాద్: గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసింది" "కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు.. రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవసీ అనేది మా ప్రాథమిక హక్కు.. దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. నక్సలైట్లకు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి""ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# తక్షణమే ఖాళీ చేయండి

ఈ కబురు,కనానాస్కిస్/వాషింగ్టన్: జీ7 కూటమి శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు కెనడాకు చేరుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షెడ్యూల్ కంటే ఒకరోజు ముందే హఠాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయారు. కెనడాలో జరగాల్సిన కీలక భేటీలను రద్దు చేసుకున్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఉధృతంగా మారుతుండడంతో తాజా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడానికే ఆయన కెనడా పర్యటనను అర్ధంతరంగా ముగించుకొని అమెరికాకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని ట్రంప్ సూచించారు. ఇజ్రాయెల్ దాడులు భీకరంగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని చెప్పారు. ఆయన స్థానిక కాలమానం ప్రకారం సోమవారం ఉదయం కెనడాలో మీడియాతో మాట్లాడారు. మధ్యాహ్నం 'ఎక్స్'లో పోస్టుచేశారు. సాయంత్రం జీ7 దేశాల అధినేతలతో ఫొటోలు దిగారు. "నేను వెంటనే వెనక్కి వెళ్లిపోవాలి. చాలా ముఖ్యం" అని చెప్పారు. ఇంకా ఆలస్యం కాకముందే అణు కార్యక్రమానికి తెరదించాలని ఇరాన్‌కు ట్రంప్ హితవు పలికారు. దాడులు ఆగాలంటే అణ్వస్త్రాల ఆలోచన మానుకోవాలని, ఇజ్రాయెల్‌తో ఒప్పందానికి రావాలని సూచించారు. ఒప్పందం విషయంలో ఇప్పటికే 60 రోజుల సమయం లభించినా ఇరాన్ పాలకులు సద్వినియోగం చేసుకోలేదని తప్పుపట్టారు. మరో గత్యంతరం లేక ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్‌పై దాడులకు దిగిందని అభిప్రాయపడ్డారు. యుద్ధం ఆగాలా? లేక కొనసాగాలా? అనేది ఇరాన్ చేతుల్లోనే ఉందని అమెరికా అధ్యక్షుడు పరోక్షంగా తేల్చిచెప్పారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అమెరికా పాత్ర ఏమిటి? అని ప్రశ్నించగా.. స్పందించడానికి నిరాకరించారు. అణు బాంబు తయారీకి ఇరాన్ అత్యంత సమీపంలోకి వచ్చిందని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. అయినప్పటికీ ఇరాన్ అణు బాంబును తయారు చేసుకొనే అవకాశం ఎంతమాత్రం లేదని స్పష్టంచేశారు. కెనడా నుంచి స్వదేశానికి వస్తూ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇరాన్ అణ్వాయుధాలు అభివృద్ధి చేయడం లేదంటూ అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ ఈ ఏడాది మార్చి నెలలో చేసిన ప్రకటనను ట్రంప్ కొట్టిపారేశారు. ఆమె ఏం చెప్పారో తాను పట్టించుకోనన్నారు.

టెల్ అవీవ్/టెహ్రాన్: ఇరాన్ అణు స్థావరాలను పూర్తిగా ధ్వంసంచేయాలని, అణు శాస్త్రవేత్తలను, కీలక సైనికాధికారులను అంతమొందించాలని ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని మధ్యభాగంలో క్షిపణి దాడులకు సిద్ధమవుతోంది. సెంట్రల్ టెహ్రాన్‌లో ఉంటున్న 3.30 లక్షల మంది బయటకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం ఆదేశించింది. టెహ్రాన్‌ను పూర్తిగా ఖాళీ చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తేల్చిచెప్పిన కాసేపటికే సైన్యం అదే తరహాలో ఆదేశాలివ్వడం గమనార్హం. ఇరాన్ ప్రభుత్వ టీవీ, పోలీసు ప్రధాన కార్యాలయాలతో పాటు ముఖ్యమైన ఆసుపత్రులు సెంట్రల్ టెహ్రాన్‌లోనే ఉన్నాయి. రాజధాని నగరంలో 90 లక్షల మందికిపైగా నివసిస్తున్నారు. ఇక్కడ వైమానిక దాడులు జరిగితే ప్రాణనష్టం ఊహించని స్థాయిలో సంభవించే అవకాశం ఉంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం శుక్రవారం ఆపరేషన్ రైజింగ్ లయన్ ప్రారంభించిన సంగతి తెలిసిందే.



## 600 మంది ఫోన్లు ట్యాప్.. బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, రాజకీయ ప్రముఖులు



**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది.**

ఈ కబురు,హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. 2023 ఎన్నికలకు రెండు నెలల ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది. ఇప్పటి వరకు దాదాపు 600 మందికి పైగా ఫోన్లు ట్యాప్ అయ్యాయని అధికారుల దర్యాప్తులో తేలింది. బాధితుల్లో జర్నలిస్టులు, సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితులు ఒక్కొక్కరుగా జూబ్లీహిల్స్ పీఎస్‌కు వచ్చి వాంగ్మూలం ఇస్తున్నారు.

బాధితులు చెప్పిన వివరాల మేరకు ప్రభాకర్‌రావుతో పాటు నలుగురు నిందితులను కూడా కలిపి విచారించాలని సిట్ భావిస్తోంది. ప్రతి రోజు ఉదయం 2గంటల పాటు ప్రభాకర్‌రావు తమకు బ్రీఫింగ్ ఇచ్చే వారని నలుగురు నిందితులు సిట్ అధికారులకు తెలిపారు. పోల్-2023 వాట్సాప్ గ్రూప్‌పై ప్రధానంగా ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నించనుంది. అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి సన్నిహితులు గాలి అనిల్, వినయ్ రెడ్డిల ఫోన్‌లు ట్యాప్ చేసి స్వాధీనం చేసుకున్న డబ్బుపై కూడా సిట్ ఆరా తీసింది. పొంగులేటి, రాజగోపాల్ రెడ్డికి చెందిన కంపెనీల డబ్బును ఫోన్లు ట్యాప్ చేసి టాస్క్ ఫోర్స్ ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు గుర్తించారు. 2023 ఎన్నికల సమయంలో ట్యాపింగ్ బాధితుల్లో భారాస నేతలు కూడా ఉన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారి ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ ఇప్పటికే ఆధారాలు సేకరించింది.

# పిల్లలను కనడానికి ఆలోచిస్తున్న వైనం



**వద్దనుకోవడం లేదా వాయిదాకు మొగ్గ**

**ఆర్థిక, అనారోగ్య సమస్యలే ప్రధాన కారణం**

**అమెరికా, భారత్‌లలో కొన్ని విషయాల్లో పోలికలు ఐక్యరాజ్యసమితి నివేదికలో ఆసక్తికర అంశాలు**

ఈ-కబురు, : 'ఉద్యోగం / వ్యాపారంలో స్థిరపడాలి. ఆ తర్వాతే పెళ్లి, పిల్లలు'.. ఇంతేగా ఓ సగటు యువతీ, యువకుడి ఆలోచన. ఇదంతా పెళ్లికి ముందు. పెళ్లి తర్వాత వారి ఆలోచనల్లో చాలా మార్పులొస్తున్నాయి. ఇప్పడే వద్దు అని చెప్పేవారు కొందరైతే.. ఇద్దరిని మించి పెంచలేం బాబోయ్ అంటున్నవారు మరికొందరు. పిల్లలను వద్దనుకోవడానికి లేదా వాయిదా వేయడానికే మొగ్గుచూపుతున్న జంటల సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా విద్యావంతులైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ఆర్థిక, అనారోగ్య సమస్యలే పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

**అనారోగ్య సమస్యలు**

వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు భారత్‌లో 13 శాతం, అమెరికాలో 16 శాతం మంది వెల్లడించారు. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) వంటి హార్మోన్ల సమస్యలు, థైరాయిడ్, ఊబకాయం వంటివి సంతానోత్పత్తికి ఆటంకంగా మారుతున్నాయి. సమయపాలన లేని ఆహారపుటలవాట్లు; విధులు, ఉద్యోగంలో భాగంగా గంటల తరబడి కంప్యూటర్లకు అతుక్కుపోవడం, శారీరక శ్రమ లేమి, వంశపారంపర్యంగా వస్తున్న సమస్యలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. గర్భధారణ సమయంలో సరైన వైద్య సంరక్షణ లేకపోవడం కారణమని భారత్‌లో 14 శాతం, యూఎస్‌లో 8 శాతం మంది తెలిపారు. గర్భం వచ్చిన తర్వాత తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి. వారు సూచించిన పరీక్షలు చేయించడంతోపాటు, మందులు వాడాలి. ఈ ప్రక్రియను ఆర్థికంగా భారంగా భావించడమో, లేదా వైద్య సౌకర్యాలు లేకపోవడమో కారణంగా.. మాతృత్వాన్ని కాదనుకోవడమో, వాయిదా వేయడమో చేస్తున్నారు.

**చూసుకునేవారు లేక..**

తగినంత/నాణ్యమైన పిల్లల సంరక్షణ అవకాశాలు లేకపోవడం కారణమని భారత్‌లో 18 శాతం, అమెరికాలో 12 శాతం మంది తెలిపారు. అంటే పిల్లలను చూసుకోవడానికి పెద్దవారు అందుబాటులో లేకపోవడం, సంరక్షణ కేంద్రాల లేమి.. కుటుంబాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను చూసుకునేవారు లేకపోతే తల్లిదండ్రులు పని చేయడం కష్టతరం అవుతుంది. వారి ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మహిళలు ఉద్యోగాలకు దూరం కావడానికి దారితీస్తుంది. ఇలాంటి కారణాలతో భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడమూ ప్రధాన కారణమని భారత్, యూఎస్‌లలో 19 శాతం మంది వెల్లడించారు. మనదేశంలో జననాల రేటు 1960లలో సగటున ఒక్కో మహిళకు సుమారు 6గురు పిల్లలుగా ఉండేది. ఇప్పుడు ఇది 1.9కి పడిపోయింది. అంటే ఇద్దరు పిల్లలు కూడా కాదన్నమాట. ప్రపంచ సగటు 2.2తో పోలిస్తే ఇది తక్కువే. ఇందుకు ఆర్థిక పరిమితులు, ఉద్యోగ అభద్రత, అనారోగ్య సమస్యలు... ఇలా ఎన్నో కారణాలు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్‌ఎఫ్‌పీఏ) రూపొందించిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2025' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచ జనాభాలో 37 శాతం మంది ఉన్న భారత్, అమెరికా వంటి 14 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు.

**ఇద్దరు చాలంటున్నారు**

ఎంతమంది పిల్లలు కావాలని అడిగితే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది చెప్పిన సమాధానం.. ఇద్దరు! మనదేశంలో అసలు పిల్లలే వద్దన్నవారు సగటున 5 శాతం కాగా, ఇది అమెరికాలో సుమారు 14 శాతం కావడం గమనార్హం. ఒక్కరే చాలని మనదేశంలో సగటున 14 శాతం మంది చెబితే.. అమెరికాలో కేవలం 7 శాతం మందే ఇలా కోరుకున్నారు.

ఇద్దరు బిడ్డలు కావాలని మనదేశంలో పురుషుల్లో 33 శాతం, మహిళల్లో 41 శాతం మంది చెప్పారు. అమెరికాలో ఇలా కావాలన్నవారి సగటు కేవలం 26 శాతమే. మనదేశంలో ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కావాలన్నవారు స్త్రీ, పురుషుల్లో గరిష్ఠంగా 6 శాతాన్ని కూడా మించలేదు. ఆసక్తికరంగా అమెరికాలో ఇలా కావాలన్నవారు దాదాపు 16 శాతం.

**ఆర్థిక పరిమితులు**

భారత్, అమెరికాలో ఆర్థిక పరిమితులే ప్రధానంగా మాతృత్వానికి అడ్డంకిగా ఉన్నాయని 38 శాతం మంది వెల్లడించారు. ఆదాయ అసమానతలు, అప్పలు పేరుకుపోవడం, ఊహించని ఖర్చులు, ఉద్యోగ భద్రత లేకపోవడం, నిరుద్యోగం, పొదుపు లేకపోవడం లేదా సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోవడం వంటి ఆర్థిక పరిమితులు చుట్టుముడుతున్నాయి. ఈ సవాళ్లే కుటుంబ జీవితంలోని వివిధ అంశాలను.. ప్రధానంగా బిడ్డలను కనాలన్న నిర్ణయాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను వద్దనుకోవడానికి.. నిరుద్యోగం లేదా ఉద్యోగం పోతుందేమోనన్న అభద్రతాభావం కారణమని 21 శాతం భారతీయులు, 17 శాతం అమెరికన్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జాబ్ మార్కెట్‌లో అనిశ్చితి ఒకవైపు.. ఏఐ వంటి నూతన సాంకేతికత రాకతో కొన్ని రంగాలకు చెందిన పలు విభాగాల్లో ఉద్యోగుల తీసివేతలు మరోవైపు.. వెరసి యువతకు ఉద్యోగాలు, కొత్త అవకాశాల వేట తప్పడం లేదు. ఇవన్నీ కూడా పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

# ఆ బాధ నుంచి బయటపడదాం



అహ్మదాబాద్‌లో విమాన ఘోర ప్రమాద ఘటన మిగిల్చిన విషాద జ్ఞాపకాల నుంచి బయటపడి, విధులకు పునరంకితం కావాలని ఎయిరిండియా ఉద్యోగులకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ఉద్బోధించారు.

**ముంబయి:** అహ్మదాబాద్‌లో విమాన ఘోర ప్రమాద ఘటన మిగిల్చిన విషాద జ్ఞాపకాల నుంచి బయటపడి, విధులకు పునరంకితం కావాలని ఎయిరిండియా ఉద్యోగులకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ఉద్బోధించారు. తన వృత్తి జీవితంలో, మనస్సును అత్యంత తీవ్రంగా కలచివేసిన ఘటనగా ఈ ప్రమాదాన్ని ఆయన పేర్కొన్నారు. ఎయిరిండియా, ఎయిరిండియా ట్రైనింగ్ అకాడమీకి చెందిన సుమారు 700 మంది ఉద్యోగులు, నాయకత్వ బృందాలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. 'ఈ సమయంలో మీరు నిబ్బరత ప్రదర్శించాలి. 'సురక్షిత విమానయాన సంస్థ'గా ఎయిరిండియాను తీర్చిదిద్దేలా, బలమైన సంకల్పాన్ని ఏర్పరచుకోవాలి. మన పని ఆగొద్దు. మునుపటి మాదిరే మనం ముందుకు వెళ్లాలి. ఇకమీదట మనం చేసే ప్రతి పనిపై మరింతగా దృష్టి సారించాలి. ప్రమాద కారణాలు తెలిసేందుకు, దర్యాప్తు నివేదిక కోసం మనం వేచిచూడాల్సి ఉంటుంద'ని చంద్రశేఖరన్ పేర్కొన్నారని ఆ వర్గాలు తెలిపాయి. తన వృత్తి జీవితంలో ఎన్నో దుర్ఘటనలు చూశాను కానీ, ఇదే అత్యంత బాధాకరమైనదని ఆయన తెలిపారు. అసలు ఇలాంటి ప్రమాదాన్ని చూస్తానని ఎన్నడూ ఊహించలేదని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. 'ఆ ప్రమాదంలో కోల్పోయిన ప్రాణాలను మళ్లీ మనం తీసుకు రాలేము. బాధిత కుటుంబాలకు ఈ బాధ ఎన్నో ఏళ్లు ఉంటుంది. వాళ్లకు సాధ్యమైనంత త్వరగా సాయాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నామ'ని చంద్రశేఖరన్ వివరించారు. ఎవరైతే ఈ ప్రమాదంలో తమ వాళ్లను కోల్పోయారో, వాళ్లందర్నీ ఎప్పటికీ మన కుటుంబంగానే చూస్తామని చంద్రశేఖరన్ తెలిపారు.

# టీసీఎస్ కొత్త పాలసీ.. బెంచ్‌పై ఇక 35 రోజులు మాత్రమే!

**టీసీఎస్ బెంచ్ పీరియడ్‌కు సంబంధించి కొత్త పాలసీని తీసుకొచ్చింది. జూన్ 12 నుంచి కొత్త పాలసీని తీసుకొచ్చింది.**

ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇకపై ఏటా ప్రతి ఉద్యోగి 225 బిల్‌ల్డ్ బిజినెస్ డేస్ పనిచేసి ఉండాలన్న నిబంధన తీసుకొచ్చింది. బెంచ్ మీద ఉండే సమయాన్ని 35 రోజులకు పరిమితం చేసింది. జూన్ 12 నుంచి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. ఉద్యోగులు పనిచేయకుండా ఉండే సమయాన్ని తగ్గించడం, వర్క్‌ఫోర్స్‌ను సమర్థంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చినట్లు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' తన కథనంలో పేర్కొంది. ఐటీ కంపెనీల్లో బిల్‌ల్డ్ డేస్ అంటే క్లయింట్ ప్రాజెక్ట్‌పై పని చేయాల్సిన రోజులు. ఇది ఏడాదికి 225 రోజులుగా టీసీఎస్ నిర్ణయించింది. అంటే ప్రతి ఉద్యోగి కనీసం అన్ని రోజులు ప్రాజెక్టులపై పనిచేయాల్సి ఉంటుంది. ఇక ఏ ప్రాజెక్ట్‌పై పని చేయకుండా ఖాళీగా ఉండే సమయాన్ని బెంచ్ పీరియడ్‌గా పేర్కొంటారు. ఇకపై 35 రోజులు మాత్రమే ఒక ఉద్యోగి బెంచ్ మీద ఉండాలి. దీర్ఘకాలం పాటు ఏ ఉద్యోగి ప్రాజెక్టుపై లేకుండా ఖాళీగా ఉండకూడదని కొత్త పాలసీ నిర్దేశిస్తోంది. అలా జరిగితే అతడి పారితోషికం, కెరీర్‌లో వృద్ధి, చివరికి ఉద్యోగ జీవితంపైనా ప్రభావం పడుతుందని కంపెనీ తన పాలసీ డాక్యుమెంట్‌లో పేర్కొంది.

టీసీఎస్‌లో ఏ ప్రాజెక్ట్‌కు ఎవరు సరిపోతారు? ఎవరి నైపుణ్యాలు సరిపోతాయి? వంటివి రిసోర్స్ మేనేజ్‌మెంట్ గ్రూప్ చూస్తుంది. దీనికి గ్లోబల్ హెడ్‌గా ఉన్న చంద్రశేఖరన్ రామ్‌కుమార్ నిర్ణయానికి అనుగుణంగా ఈ పాలసీ రూపుదిద్దుకుంది. అసోసియేట్‌కు ఏ ప్రాజెక్ట్‌నూ కేటాయించని సందర్భంలో తనకు సరిపడే ప్రాజెక్ట్ అప్పగించేలా ఎప్పటికప్పుడు యూనిట్ / రీజనల్ ఆర్ఎంజీతో సంప్రదింపులు జరపడం వారిదే బాధ్యత అని పాలసీలో పేర్కొన్నారు. బెంచ్‌పై ఉన్న ఉద్యోగులు సంస్థ అందిస్తున్న ఐవాల్వ్, ఫ్రెస్కో ప్లే, వీఎల్ఎస్, లింక్డిన్ వంటి ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకొని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. ఆర్ఎంజీ నిర్దేశించిన సెషన్లకు హాజరవ్వాలి. బెంచ్‌పై ఉండేటప్పుడు ఆఫీసుకు రావడం తప్పనిసరి. వర్క్‌ఫ్రమ్ ఆఫీసు నుంచి మినహాయింపులు, ఫ్లెక్సిబుల్ వర్క్ వంటివి వర్తించవు. దీర్ఘకాలం పాటు ఏ ప్రాజెక్టూ కేటాయించని సందర్భంగా టీసీఎస్ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవచ్చని ఈ పాలసీ చెబుతోంది.



# బజాజ్ చేతక్ 3001.. సింగిల్ ఛార్జ్‌తో 127km

**చేతక్ 3001 పేరిట బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ధర, ఫీచర్ల వివరాలు ఇవే..**

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిని మరింత విస్తరించింది. చేతక్ 2903, చేతక్ 35 సిరీస్‌లో తీసుకొచ్చిన స్కూటర్లకు మంచి ఆదరణ లభించిన నేపథ్యంలో చేతక్ 3001 పేరిట మరో ఈవీని లాంచ్ చేసింది. దీని ధరను రూ.99,990 (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది.

బజాజ్ కొత్త ఈవీని 3.0kWh బ్యాటరీ ప్యాక్‌తో తీసుకొచ్చారు. సింగిల్ ఛార్జ్‌తో 127 కిలోమీటర్లు ప్రయాణించొచ్చు. 35 లీటర్ సీట్ స్టోరేజీ కెపాసిటీ ఇచ్చారు. 750W ఛార్జర్‌తో తీసుకొచ్చారు. ఇది 3 గంటల 50 నిమిషాల్లో 80 శాతం ఛార్జింగ్ పూర్తవుతుందని కంపెనీ తెలిపింది. ఈ శ్రేణిలో తీసుకొచ్చిన అన్ని స్కూటర్లలో త్వరగా ఛార్జ్ అయ్యే మోడల్ ఇదే కావడం గమనార్హం. మెటల్ బాడీ కలిగిన ఈ స్కూటర్ IP67 రేటింగ్‌తో వస్తోంది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్‌లోనూ దీన్ని కొనుగోలు చేయొచ్చు.



# ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ట్రేడింగ్ మొదలుపెట్టాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మదుపర్లు కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. తొలుత స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టిన స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 190 పాయింట్ల నష్టంతో 81,599 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో 24,873 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్ఎం షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.44 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,399 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 1.52 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.94 శాతం, డోజోన్స్ 0.75 శాతం లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.50 శాతం లాభంతో ట్రేడవుతుండగా.. హాంగ్‌సెంగ్ 0.25 శాతం, షాంఘై 0.21 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ 0.22 శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,539 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.5,781 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# ఆన్‌లైన్ సేవలకు మధ్యవర్తుల సాయం వద్దు

**ఆన్‌లైన్ పోర్టల్ ఉపయోగించి భవిష్య నిధి ఖాతాలకు సంబంధించిన సేవలు అందిస్తామని ముందుకొచ్చే మధ్యవర్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని, తమ చందాదార్లను ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) హెచ్చరించింది.**

**దిల్లీ:** ఆన్‌లైన్ పోర్టల్ ఉపయోగించి భవిష్య నిధి ఖాతాలకు సంబంధించిన సేవలు అందిస్తామని ముందుకొచ్చే మధ్యవర్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని, తమ చందాదార్లను ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) హెచ్చరించింది. కీలక సమాచారం వారి చేతికి వెళ్లకుండా చూడాలని స్పష్టం చేసింది. సేవలను వేగంగా, పారదర్శకంగా, వినియోగదారు హితంగా అందించేందుకు ఈపీఎఫ్ఓ వరుసగా సంస్కరణలు చేపడుతోందని కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈపీఎఫ్ఓలో సుమారు 7 కోట్ల మందికి పైగా చందాదార్లు ఉన్నారు. ఇందులో ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఉన్నారు. పలు సైబర్ కేఫ్ ఆపరేటర్లు/ఫిన్‌టెక్ కంపెనీలు చందాదార్ల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి, సేవలు అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈపీఎఫ్ఓ తెలిపింది. వాస్తవానికి ఈ సేవలన్నీ ఈపీఎఫ్ఓ ఆన్‌లైన్ పోర్టల్‌లో చందాదార్లు ఉచితంగా పొందొచ్చని వివరించింది. ఈపీఎఫ్ఓ సంబంధిత సేవలు అందించేందుకు థర్డ్‌పార్టీ కంపెనీలు, మధ్యవర్తులు ఆర్థిక వివరాలు తీసుకుని.. వాటిని దుర్వినియోగం చేస్తే చందాదార్ల నష్టపోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇలాంటి సేవలు అందించేందుకు బయటి సంస్థలు/వ్యక్తులకు ఈపీఎఫ్ఓ అనుమతి ఇవ్వలేదని వెల్లడించింది. ఈపీఎఫ్ఓలో సమస్యలు ఉంటే, సీపీజీఆర్ఏఎంఎస్ లేదా ఈపీఎఫ్ఐజీఎంఎస్ పోర్టళ్లలో తెలియజేస్తే, వాటికి పరిష్కారం నిర్ణీత సమయంలో లభిస్తుందని వివరించింది. 202425లో ఈపీఎఫ్ఐజీఎంఎస్ పోర్టల్‌లో 16,01,202 ఫిర్యాదులు, సీపీజీఆర్ఏఎంఎస్‌లో 1,74,328 ఫిర్యాదులు రాగా, 98% పరిష్కరించినట్లు తెలిపింది. చందాదార్లు, యాజమాన్య సంస్థలు, పింఛనుదార్లు ఆన్‌లైన్ సేవల కోసం ఈపీఎఫ్ఓ పోర్టల్, ఉమాంగ్ యాప్‌లను వినియోగించుకోవాలని సూచించింది.




# ఏటీఎంల్లో పెరిగిన రూ.100, రూ.200 నోట్ల లభ్యత



ఆర్‌బీఐ గడువుకు మూడు నెలల కంటే ముందే దేశంలోని ఏటీఎంలలో రూ.100, రూ.200 నోట్ల లభ్యత 73 శాతానికి చేరింది.

ఏటీఎంల్లో రూ.100, రూ.200 నోట్ల లభ్యత పెరిగింది. ఏటీఎంల్లో ఎప్పటికప్పుడు ఈ నోట్లు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించిన గడువుకు మూడు నెలల ముందే వీటి లభ్యత 73 శాతం పెరిగింది. గతేడాదిలో డిసెంబర్‌లో 65 శాతంగా ఉన్న ఈ నోట్ల లభ్యత ప్రస్తుతం 73 శాతానికి చేరింది. ఏటీఎంలను నిర్వహిస్తున్న సీఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్ ఈ గణాంకాల్ని వెల్లడించింది.

ప్రజలు ఎక్కువగా వాడే నోట్ల లభ్యతను పెంచే ఉద్దేశంతో బ్యాంకులు, వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు వాటి ఏటీఎంలలో రూ.100, రూ.200 నోట్లు అందుబాటు ఉండేలా చూడాలని ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసింది. 2025 సెప్టెంబరు 30 నాటికి 75 శాతం ఏటీఎంలు, 2026 మార్చి 31 నాటికి 90 శాతం ఏటీఎంల్లో రూ.100 లేదా రూ.200 నోట్ల ఉపసంహరణ జరగాలని తెలిపింది. ఇక ఆర్‌బీఐ నిర్దేశించిన గడువుకు మూడు నెలల కంటే ముందే ఈ నోట్ల వినియోగం 73 శాతం చేరడం విశేషం.

## ఓటీటీలోకి మాధవన్ ప్రేమకథా 'ఆప్ జైసా కోయి'..




మాధవన్ నటించిన ప్రేమకథా చిత్రం 'ఆప్ జైసా కోయి'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి రానుంది.
ఆర్.మాధవన్, ఫాతిమా సనా షేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' . వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమాను డైరెక్ట్‌గా ఓటీటీలోకి విడుదల చేస్తున్నట్లు టీమ్ తాజాగా ప్రకటించింది. కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11 నుంచి అందుబాటులో ఉండనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ ఓ పోస్టర్‌ను పంచుకుంది.
ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. మన చుట్టూ మనం నిర్మించుకున్న కొన్ని కట్టుబాట్లను ఈ సినిమాలో చూపించాం. వాటినుంచి ఎలా విముక్తి పొందాలనే దాన్ని వివరించాం. నేటి ప్రపంచానికి కచ్చితంగా కనెక్ట్ అయ్యే కథ ఇది. కొన్ని విషయాలను ఈ సినిమా నిశ్శబ్దంగా ప్రశ్నిస్తుంది. మాధవన్, ఫాతిమా వారి పాత్రలకు వంద శాతం న్యాయం చేశారు'' అని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడిన 30ఏళ్ల మహిళ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.



## 'థగ్‌లైఫ్'ను కర్ణాటకలో విడుదల చేయాల్సిందే: సుప్రీంకోర్టు

కమల్‌హాసన్ నటించిన థగ్‌లైఫ్‌లో సుప్రీంకోర్టులో ఊరట లభించింది.
'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది.
అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టం చేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగి ఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.
చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియజేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

## నటించడమే రాదని ట్రోల్ చేశారు: అనుపమ పరమేశ్వరన్



తొలినాళ్లను అనుపమ పరమేశ్వరన్ గుర్తుచేసుకున్నారు. తాను పలు విమర్శలను ఎదుర్కొన్నట్లు చెప్పారు.

తనను అభిమానించే వారితో పాటు ద్వేషించేవారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు నటి అనుపమ పరమేశ్వరన్. ప్రస్తుతం ఆమె 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో మాట్లాడుతూ కెరీర్ తొలినాళ్లలో విమర్శలు ఎదుర్కొన్నట్లు గుర్తుచేసుకున్నారు. తెలుగులో ఎన్నో సినిమాలు చేసిన అనుపమ.. మలయాళంలో తక్కువ చిత్రాలు చేయడంపై స్పందించారు. ఈ సినిమాతో మలయాళ ప్రేక్షకుల ఆదరణ పొందుతానని అన్నారు.

"చాలామంది నన్ను ట్రోల్ చేశారు. నాకు నటించడమే రాదన్నారు. అలా ట్రోల్ చేస్తున్నప్పటికీ దర్శకుడు ప్రవీణ్ నాకు అవకాశం ఇచ్చారు. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' వంటి గొప్ప చిత్రంలో ఎంపిక చేశారు. విమర్శలు నాలో ఆలోచనను పెంచాయి. ప్రేక్షకులకు నచ్చే సినిమాలు మాత్రమే అంగీకరించాలని నిర్ణయించుకున్నాను. కొవిడ్ సమయంలో నా కెరీర్ పరంగా, జీవితంలోనూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. నాపై నమ్మకంతో ఇలాంటి పాత్రను ఇవ్వడమే నాకు దక్కిన విజయంగా భావిస్తున్నాను. నాకు మద్దతు ఇచ్చినవారికి, నన్ను ద్వేషించిన వారికి కృతజ్ఞతలు" అని చెప్పారు.

అనుపమ ప్రధాన పాత్రలో ప్రవీణ్ నారాయణ్ తెరకెక్కిస్తున్న థ్రిల్లర్ చిత్రమే 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటిస్తున్నారు. జూన్ 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

## అందుకే ధనుష్ విషయంలో టెన్షన్ పడేవాడిని: శేఖర్ కమ్ముల

**నాగార్జున, ధనుష్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రం 'కుబేర'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో డైరెక్టర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.**
నటుడు ధనుష్ దర్శకుడు కూడా కావడంతో ఒకవేళ మరో టేక్ తీసుకోవాల్సి వచ్చినా, మరేదైనా సూచన చేసినా ఆయన ఏమంటారోనన్న టెన్షన్ షూటింగ్‌కు ముందు ఉండేదని డైరెక్టర్ శేఖర్ కమ్ముల అన్నారు. కానీ, సింగిల్ టేక్‌లోనే ధనుష్ పూర్తి చేశారని తెలిపారు. డైరెక్టర్‌తోపాటు లిరిసిస్ట్, సింగర్.. ఇలా ధనుష్ మల్టీటాలెంటెడ్ అని కొనియాడారు. 'కుబేర' ప్రమోషన్స్‌లో భాగంగా హీరో నాగార్జున తో కలిసి పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో శేఖర్ ఈ విషయాలు పంచుకున్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమిది. ఈ నెల 20న విడుదల కానుంది.

**స్టోరీకి తగ్గట్టే బడ్జెట్: శేఖర్ కమ్ముల**
''నాగార్జున, ధనుష్, రష్మిక, జిమ్ షర్బ్.. ఇంతమంది స్టార్స్‌తో కలిసి పని చేయడం నాకు ఇదే తొలిసారి. ధనుష్ సింగిల్ టేక్ యాక్టర్. నాగార్జునతో నాకు పరిచయం ఉంది కాబట్టి ఎలాంటి ఫార్మాలిటీస్ లేకుండా షూటింగ్ చేశాను. జిమ్ ఇంగ్లిష్‌లోనే మాట్లాడగలడు. అయినా తొలి సన్నివేశంలోనే తెలుగు, తమిళ్‌లో సంభాషణలు అనర్గళంగా చెప్పి, ఆశ్చర్యానికి గురిచేశాడు. ఈ సినిమాలో రష్మిక ప్రత్యేకమైన పాత్ర పోషించింది. ఈ కాంబినేషన్ సెట్‌కావడం ఆనందంగా ఉంది. పాత్రల డిమాండ్ మేరకు ఈ యాక్టర్స్‌ని ఎంపిక చేశా. కుబేర' కథాలోచన రావడమే అదృష్టంగా భావిస్తున్నా. ముంబయి చుట్టూ తిరిగే కథ ఇది. స్టోరీకి తగ్గట్టే భారీ బడ్జెట్‌తో రూపొందించాం'' అని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు.

**కలెక్షన్స్ పట్టించుకోను: నాగార్జున**
''నా ప్రతి సినిమాలో కొత్తదనం ఉండేలా చూసుకుంటా. కలెక్షన్స్‌ను పట్టించుకోను. బాక్సాఫీసు వద్ద నంబర్లు (వసూలు గురించి చెబుతూ) ఎప్పటికప్పుడు మారుతుంటాయి. అవి శాశ్వతం కాదు. ఎలాంటి పాత్రలు చేయాలి? అని గత రెండు మూడేళ్లపాటు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నా. ఆ సమయంలో 'కుబేర' వచ్చింది. నిడివి ఎంతైనా పాత్ర బాగుంటే నటిస్తా. అలా గతంలో 'ఖుదా గవా' తదితర సినిమాల్లో నటించా. ఇటీవల 'బ్రహ్మాస్త్ర', రజనీకాంత్ 'కూలీ'లో నటించా ప్రతినాయకుడిగా నటిస్తారా? అని 'కూలీ' డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ అడిగాడు. స్క్రిప్ట చెప్పమని కోరా. వినగానే నచ్చేసింది. సైమన్ అనేది విలన్ రోల్ అయినా లోకేశ్ నన్ను అందంగా చూపించాడు'' అని చెప్పారు.



## 1947 నేపథ్యంలో మంచు విష్ణు సినిమా.. 'ఢీ' సీక్వెల్ గురించి ఏమన్నారంటే!



ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు మంచు విష్ణు తెలిపారు. 'ఢీ' సీక్వెల్ స్క్రిప్ట్ సిద్ధమైతే మరుసటి రోజే చిత్రీకరణ ప్రారంభిస్తానని అన్నారు.
తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు.ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు. ఇక 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. ''ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను'' అని మంచు విష్ణు తెలిపారు.
శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలిచింది.



## థ్రిల్లర్ వెబ్‌సిరీస్.. 'విరాటపాలెం' స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్

**సూపర్ నేచురల్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ 'విరాటపాలెం' స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఎప్పుడంటే?**
'రెక్కీ' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేసిన దర్శకుడు పోలూరు కృష్ణ. ఆయన దర్శకత్వం వహించిన లేటెస్ట్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ సిరీస్ 'విరాటపాలెం' . పీసీ మీనా రిపోర్టింగ్ ఉపశీర్షిక. అభిజ్ఞ, చరణ్ లక్కరాజు ప్రధాన పాత్రలు పోషించిన ఈ వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఓటీటీ 'జీ 5' లో ఈ నెల 27 నుంచి కానుంది. పీరియాడికల్ వెబ్‌సిరీస్ ఇది. 1980ల నాటి విరాటపాలెం గ్రామం నేపథ్యంతో రూపొందింది. ఆ ఊరిలో.. పెళ్లి జరిగిన రోజే వధువులు అనూహ్య రీతిలో మరణిస్తుంటారు. దీంతో, వివాహం మాట వింటేనే గ్రామస్థులు భయపడుతుంటారు. దాని వెనుక రహస్యాన్ని పోలీసు కానిస్టేబుల్ మీనా ఎలా ఛేదించన్నది ఇందులో కీలకాంశం. దర్శకుడు కృష్ణ మాట్లాడుతూ.. ''రెక్కీ' తర్వాత మరోసారి 'జీ 5' సంస్థతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. దాదాపు 10 ఏళ్లపాటు వివాహాలను ఆపేసిన విరాటపాలెం గ్రామం రహస్యాన్ని కానిస్టేబుల్ ఛేదించడమే ఈ సిరీస్ కథ'' అని తెలిపారు. ''ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడం సంతోషంగా ఉంది. నేను పోషించిన పాత్ర మీనా సున్నితంగా కనిపిస్తూనే అవసరమైనప్పుడు ధైర్యం ప్రదర్శిస్తుంది. ప్రశ్నించే వ్యక్తిగా కనిపిస్తా. రియల్ లొకేషన్స్, పల్లె వాసులతో కలిసి షూటింగ్ చేయడం మర్చిపోలేని అనుభూతి'' అని అభిజ్ఞ పేర్కొన్నారు.




## టీ20 చరిత్రలో తొలిసారి.. మూడు సూపర్ ఓవర్లతో తేలిన ఫలితం

త్రైపాక్షిక సిరీస్‌లో భాగంగా నేపాల్, నెదర్లాండ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రెండుసార్లు స్కోరు సమం అవడంతో చివరకు మూడో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది.

అంతర్జాతీయ టీ20 చరిత్రలోనే అసాధారణ సందర్భం చోటుచేసుకుంది. త్రైపాక్షిక సిరీస్‌లో భాగంగా నేపాల్, నెదర్లాండ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఏకంగా మూడు సూపర్ ఓవర్లు జరిగాయి. రెండు జట్ల మధ్య పలుమార్లు స్కోర్లు సమం అవడంతో చివరకు మూడో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఇలా అంతర్జాతీయ టీ20లో మూడుసార్లు సూపర్ ఓవర్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.
తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 152 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదన ఆరంభించిన నేపాల్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోవడంతో కష్టాల్లో పడింది. విజయం తమదేనని డచ్ భావించిన వేళ నేపాల్ టెయిలెండర్ నందన్ యాదవ్ పోరాడాడు. చివరి ఓవర్‌లో రెండు బౌండరీలు బాదడంతో నేపాల్ స్కోరును (152/8) సమం చేసింది.
మ్యాచ్ టై అవడంతో సూపర్ ఓవర్ నిర్వహించారు. తొలి సూపర్ ఓవర్‌లో ఇరు జట్లూ 19 పరుగులు చేయడంతో రెండోసారి టైబ్రేకర్ ఆడించారు. అందులోనూ రెండు జట్లూ చెరో 17 పరుగులు చేశాయి. దీంతో ఫలితం తేలడం కోసం మూడోసారి సూపర్ ఓవర్ నిర్వహించారు. అందులో డచ్ ఆల్ రౌండర్ జాచ్ లయన్‌కాచెట్ నేపాల్‌కు ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా.. నాలుగు బంతుల్లో రెండు వికెట్లు తీశాడు. దీంతో నెదర్లాండ్స్ లక్ష్యం ఒక్క పరుగుగా మారింది. ఛేదనకు దిగిన డచ్ జట్టు ఒక్క బంతికే సిక్స్ కొట్టి విజయం దక్కించుకుంది.

# చెన్నై ఓపెన్ పునరాగమనం

ఈ ఏడాది అక్టోబర్‌లో నిర్వహణ

చెన్నై: తమిళనాడు టెన్నిస్ అసోసియేషన్ (టీఎన్‌టీఏ) అధ్యక్షుడు, భారత మేటి ప్లేయర్ విజయ్ అమృత్‌రాజ్ కృషి ఫలించింది. మూడేళ్ల తర్వాత చెన్నై ఓపెన్ భారత టెన్నిస్‌లో పునరాగమనం చేయనుంది. ఈ అక్టోబర్‌లో టోర్నీ నిర్వహణకు మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ఆమోదం తెలిపింది. అక్టోబర్ 27 నుంచి మెయిన్ డ్రా పోటీలు జరుగుతాయని టీఎన్‌టీఏ అధ్యక్షుడు విజయ్ అమృత్‌రాజ్ తెలిపారు. 'మొత్తానికి మా ప్రయత్నాలు ఫలించాయి. చెన్నైలో మేటి అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీకి మార్గం సుగమమైంది.
ఈ టోర్నీని తిరిగి నగరంలో నిర్వహించాలనే మా ప్రయత్నాలకు మొదటి నుంచి వెన్నంటే ఉండి సహకరించిన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి, తమిళనాడు స్పోర్ట్స్ అథారిటీకి కృతజ్ఞతలు' అని విజయ్ అన్నారు. ప్రముఖ స్పోర్ట్స్ చానెల్ నెట్‌వర్క్ ఈ టోర్నీ మ్యాచ్‌లను ప్రసారం చేస్తుందన్నారు. చెన్నై అభిమానులు, భారత టెన్నిస్ ప్రియులు ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. చివరి సారిగా చెన్నై ఓపెన్ డబ్ల్యూటీఏ–250 టోర్నమెంట్‌ను 2022లో నిర్వహించారు. చెక్ రిపబ్లిక్ ప్లేయర్ లిండా ఫ్రువిత్రొవా సింగిల్స్ చాంపియన్‌గా నిలిచింది.




# జస్ప్రీత్ బుమ్రా.. గ్లెన్ మెక్‌గ్రాత్ లాంటోడు: స్టువర్ట్ బ్రాడ్

ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్.. టీమ్ఇండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఆసీస్ మాజీ దిగ్గజ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చాడు.
ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్ టీమ్ఇండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఆసీస్ మాజీ దిగ్గజ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చాడు. బ్యాటర్లను తన బంతులతో బురిడీ కొట్టించగల నైపుణ్యం బుమ్రాలో ఉందన్నాడు. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో అతడి ప్రదర్శన ఆకట్టుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశాడు. 'బుమ్రా బౌలింగ్ వేసే ముందు రన్‌అప్‌ను చూస్తే అతడు 70 మైళ్ల వేగంతో బంతి విసిరేలా కనిపిస్తాడు. కానీ అతడు విసిరిన బంతి 90 మైళ్ల వేగంతో బ్యాటర్‌ను తాకుంది. నేను షోయబ్ అక్తర్‌ను ఎదుర్కొన్నప్పుడు అతడు 100 మైళ్ల వేగంతో పరిగెత్తుకుంటూ వచ్చి 100 మైళ్ల వేగంతో బంతులేసేవాడు. బుమ్రా చాలా తక్కువ రన్‌అప్‌తో బౌలింగ్ వేస్తాడు. అందుకే అతడి బంతుల్లో నియంత్రణ ఉంటుంది. గ్లెన్ మెక్‌గ్రాత్ కూడా చాలా నియంత్రణగా బౌలింగ్ వేసేవాడు. ప్రస్తుతం బుమ్రా కూడా అతడిలానే బంతులు సంధిస్తున్నాడు' అని స్టువర్ట్ బ్రాడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ జోస్‌బట్లర్‌తో అన్నాడు.
అలాగే ఇంగ్లండ్ టీమ్ బుమ్రా గురించి ఏం ఆలోచిస్తుందో కూడా స్టువర్ట్ బ్రాడ్ చెప్పాడు. 'జస్ప్రీత్ బుమ్రా ఈ అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో పూర్తి మ్యాచ్‌లు ఆడలేడు. ఇంగ్లండ్ టీమ్ కూడా అదే కోరుకుంటోంది. అతడు అన్ని మ్యాచ్‌లు ఆడితే.. చాలా వికెట్లను తన ఖాతాలో వేసుకుంటాడు' అని అన్నాడు.
బుమ్రా వర్క్‌లోడ్ కారణంగా ఇంగ్లండ్ సిరీస్‌లో కొన్ని టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడగలడు. ఈ విషయాన్ని బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ ధ్రువీకరించారు.






# ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్.. భారత జట్టులోకి మరో ఆటగాడు?

ఇంగ్లండ్‌భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం రెండు వారాల ముందే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన భారత జట్టు తీవ్రంగా శ్రమించింది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వంటి స్టార్ ప్లేయర్లు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని యంగ్ టీమిండియా ఎలా రాణిస్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.
ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు బీసీసీఐ సెలక్షన్ కమిటీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాను బ్యాకప్ ఆప్షన్‌గా భారత టెస్ట్ జట్టులో చేర్చినట్లు సమాచారం. కాగా ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన 18 మంది సభ్యుల భారత జట్టులో రాణాకు చోటు దక్కలేదు. కానీ ఇంగ్లండ్ లయన్స్‌తో అనధికారిక టెస్టులు ఆడేందుకు ఇండియాఎ జట్టుకు రాణాను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌లో ఉన్న రాణాను జట్టుతో పాటు ఉండమని సెలక్టర్లు సూచించినట్లు క్రిక్‌బజ్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది. అయితే అతడిని ఇంకా జట్టులో అధికారిక సభ్యుడిగా లెక్కించలేదని బీసీసీఐ అధికారి ఒకరు పేర్కొన్నట్లు క్రిక్‌బజ్ తెలిపింది.
కాగా గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్‌లో రాణా తన టెస్టు అరంగేట్రం చేశాడు. 2 మ్యాచ్‌ల్లో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో సెలక్టర్లు అతడిని ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. కానీ ఇప్పుడు ఆటగాళ్ల గాయాల బెడద దృష్ట్యా అతడికి మరోసారి అవకాశం లభించింది.

**ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు భారత తుది జట్టు(అంచనా)**
**శుబ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, ప్రసిద్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్.**



# వరల్డ్ నెం1 బ్యాటర్‌గా టీమిండియా స్టార్

ఓపెనర్ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన సత్తాచాటింది. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాకింగ్స్‌లో మంధాన తన ఆరేళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల శ్రీలంక, దక్షిణాఫ్రికాతో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో అద్భుతప్రదర్శన కనబరచడంతో మంధాన తిరిగి తన టాప్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.
మంధాన ప్రస్తుతం 727 రేటింగ్ పాయింట్లతో నెం1 ర్యాంక్‌లో కొనసాగుతోంది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ట్, ఇంగ్లండ్ సారథి నాట్ స్కైవర్-బ్రంట్ 719 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో సంయుక్తంగా ఉన్నారు.
స్మృతి విషయానికి వస్తే గతేడాది అసాధరణ ప్రదర్శన కనబరిచింది. 2024 ఏడాదికి గానూ ఐసీసీ ఉమెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా మంధాన నిలిచింది. గతేడాదిలో 13 మ్యాచ్‌లలో 57.86 సగటుతో 747 పరుగులు చేసింది. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి.
వన్డేల్లో ఒకే క్యాలెండర్ ఈయర్‌లో అత్యధిక సెంచరీలు చేసిన మహిళా క్రికెటర్‌గా మంధాన రికార్డులకెక్కింది. ఈ స్టార్ ఓపెనర్ ప్రస్తుతం ఇంగ్లండ్‌తో సిరీస్‌కు సన్నదమవుతోంది. వన్డే వరల్డ్‌కప్-2025 సన్నహాకాల్లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది.

ఇంగ్లండ్ పర్యటనకు భారత మహిళా జట్టు..
భారత మహిళల వన్డే జట్టు:
హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా, తేజల్ హస్బానిస్, దీప్తి శర్మ, స్నేహి రాణా, శ్రీ చరణి, శ్రీ చరణి, స్నేహి రాణా, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే.

టీ20 సిరీస్‌కు భారత మహిళల జట్టు:
హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రానా, రాధా యాదవ్, , అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే.